# మనోవీధి

కథలు

దాసరి శిరీష



# మనోవీధి

[కథాసంపుటి]

దాసరి శిరీష

ఆలంబన ప్రచురణలు

# MANOVEEDHI

(Anthology of Short Stories in Telugu)

**Dasari Sireesha**

© 2016 by Dasari Sireesha

**Published by: Alambana Prachuranalu**
H.I.G. 85, Balajinagar,
Kukatpalli, Hyderabad - 500072
Phone: 040-23055904
email: aalambana.sireesha@gmail.com

*Cover Design*: P. S. Chary
*Typesetting*: Kolluri Soma Sankar

*Copies available at:*
**Visalandhra Publishing House**
Vijayawada and its Branches in Andhra Pradesh
**Navachetana Publishing House**
Hyderabad and its Branchses in Telangana
**Navodaya Book House**, Kachiguda Hyderabad
**Navodaya Publishers**, Eluru Road, Vijayawada
**Prajashakti Book House**
Hyderabad and its Branches in Telangana & Andhra Pradesh
*and with the publisher.*

eBook: **www.kinige.com**

Printed at:
**Rainbow Print Pack,**
Ameerpet, Hyderabad 500016
Ph: 040-23731620, 23741620

**₹ 100/-**

# ఇందులో...


నా మాట....
మనసుని స్పృశించే కథలు....
జీవితాన్వేషణ........

| | | |
|---|---|---|
| 1. | సరిహద్దులు | 1 |
| 2. | జీవితమంటే...? | 9 |
| 3. | ఇది ముగింపు కాదు | 14 |
| 4. | మిస్టీరియస్ వాల్యూస్ | 20 |
| 5. | ఈ దేశంలో ఒక తల్లి | 25 |
| 6. | సమిధలు | 34 |
| 7. | నిదురించిన హృదయాలు | 46 |
| 8. | మరో మలుపు | 53 |
| 9. | డిగ్నిటీ ఆఫ్ లేబర్ | 59 |
| 10. | నీలి నీడలు | 61 |
| 11. | మనోవీధి | 68 |
| 12. | హృదయ గీతం | 78 |
| 13. | సుఖం | 86 |
| 14. | కలకానిది | 89 |
| 15. | తరంగాలు | 95 |



# అంకితం

అరుణ్ సాగర్!

నువ్వు కాలమిస్టువి. అందరికీ ఇష్టుడివీ.

మరణం అంటే ఏ కోశానా భయంలేని ధీరుడివి. ఈ మధ్య అన్ని సభల్లోనూ అందరికీ చిరునవ్వుతో హలో చెబుతూ మనస్సుతో వీడ్కోలిచ్చేశావు.

ఉన్నత పదవులు అలవోకగా వరించినా నీ సహజ ప్రవృత్తిని స్వేచ్ఛగా ఎగరేశావు.

నీ కారుణ్య దృష్టి ఎప్పుడూ భూమిపుత్రుల మీదా, గిరిపుత్రుల మీదా.... అమాయకుల మీదే కదా?

అనేక అంశాల మీద నిర్ద్వందంగా, నిర్భయంగా కదం తొక్కిన నీ కలం... బలం... ఆ విన్యాసం...

ఇవన్నీ చూస్తూ ముగ్ధులయిన మాలాంటివాళ్ళం ఎందరమో? .... ఎంతగా నిన్ను కోల్పోయామో?... నువ్వు ఝుళిపించిన సృజనాత్మక విప్లవ ధ్వని.... నువ్వేమిటో అందరికీ అర్థమయ్యేలా చేసింది.

మర్చిపోవడం ఎంత కష్టం...? మిత్రుడా! ఈ కథల పుస్తకంలో శాశ్వతంగా నిన్ను దాచుకోవాలనే స్నేహపు ఆరాటంతో...

కన్నీళ్ళతో

**శిరీష**

అరుణ్, అపర్ణ,

కుటుంబ సభ్యులు, స్నేహితులు.

# నా మాట

ఈ కథలన్నీ పుస్తకంగా రావడానికి ఆద్యంతమూ శ్రమించిన వ్యక్తి కొల్లూరి సోమ శంకర్. అన్ని విషయాలు నేను చూసుకుంటానండీ అని భరోసానిచ్చి... అంతే వేగంగా అన్నీ తయారు చేసి.. తిరిగి..., ఎంతో కృషి చేసిన సోమ శంకర్ స్వయంగా ఓ రచయిత. మంచి అనువాదకుడు. "ప్రయాణానికే జీవితం" అనే ట్రావెలాగ్ చదివిన పాఠకులకి ఆయన గురించి కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు.

ముందుమాట రాసిన కాత్యాయని ఓపిగ్గా నా కథలని చదివి... సునిశితమైన పరిశీలనతో విశ్లేషించారు. కథానేపథ్యాలని అర్థం చేసుకుని ఆమె వివరించిన తీరూ.... ఆమె సూచనలూ, సున్నితమైన విమర్శలూ రచయితలకి ఎంతో మార్గదర్శకంగా అనిపిస్తాయి. విస్తృతమైన సాహితీ పరిచయం, రచయిత్రిగా, సంపాదకురాలిగా, అనువాదకురాలిగా ఆమెకున్న విశాలమైన దృక్కోణం, అనుభవం నాకెంతో విలువైనవిగా... అపూర్వమైనవిగా – ఇంకా నేర్చుకోవాల్సింది ఎంతో ఉంది నాలాంటి వాళ్ళకి అనిపించేలా చేస్తున్నాయి. ఎన్నెన్నో కృతజ్ఞతలు కాత్యాయనికి.

జి.యస్. రామ్మోహన్ గారు మంచి జర్నలిస్టుగా, సమీక్షకులుగానే పరిచయం. అడిగిన వెంటనే తనకున్న పరిమితమైన వ్యవధిలోనే ఎటువంటి అడ్డంకులు చెప్పకుండా కథలన్నీ శ్రద్ధగా చదివారు. అన్నిటికన్నా ఆశ్చర్యం – నా భావాలనీ, ఆలోచనలనీ... వాటి తాలూకూ సంఘర్షణలనీ సునాయాసంగా వెదికి పట్టుకొని.. స్పృశించి... చాలా స్పష్టంగా చర్చించారు. ఒక్కోసారి ఆ కథల రచయితల కన్నా వాటి లోతుపాతుల్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసిన విమర్శకులే రచయితలని మరింత అభివృద్ధికరమైన దారిలోకి మళ్ళించగలరు (ఫర్లేదు మళ్ళీ కథలు రాయడం కొనసాగించవచ్చు అని రామ్మోహన్ గారి విశ్లేషణ వల్ల... నాక్కొంచెం నమ్మకం పెరిగింది). అంతులేని కృతజ్ఞతాభివందనాలు రామ్మోహన్ గారూ!

నిద్రపోతున్న నన్ను సాహితీ ప్రపంచంలోకి లాగింది నిజానికి "స్ప్రెడింగ్ లైట్" డాక్టర్ సూర్యప్రకాష్, కామేశ్వరి దంపతులూ... సాహితీ సమాలోచన అనే సంస్థ ద్వారా మంచి మంచి సాహితీ చర్చలు జరుపుతున్న రాజ్యలక్ష్మీ రామారావు గార్లూ.... ఒక స్థిరమైన 'వేదిక'ని నిర్మాణాత్మకంగా నడుపుతున్న అనిల్ అట్లూరి శక్తినీ, ప్రోత్సాహాన్ని ఇచ్చారు. ఈ స్నేహాలన్నీ నాకు మరింత స్ఫూర్తినిస్తున్నాయి ఎప్పటికప్పుడు.

హడావుడీ ఆర్భాటం వద్దని చెప్పినా వినకుండా ఈ పుస్తక యజ్ఞాన్ని నిర్విఘ్నంగా నిర్వహించాలని తలపెట్టిన శేషుబాబు, పిల్లలు అరుణ్, అపర్ణ, కృష్ణమోహన్, లావణ్య, అమరేంద్ర, లక్ష్మి, పద్మ, శైలేంద్ర, శైలజ, బాలాజీ... ఇంకా అనేకమంది ఆత్మీయ నేస్తాల... కుటుంబసభ్యుల సారథ్యం... అందరికీ మూలస్తంభమయిన అమ్మ నంబూరి పరిపూర్ణ పునాదీ...

వీరందరి కృషి అపారం... అపురూపం.

ధన్యవాదాలు.

– దాసరి శిరీష

# మనసుని స్పృశించే కథలు

దాసరి శిరీష పేరును తెలుగు పాఠకులకు కొత్తగా పరిచయం చేయాల్సిన అవసరమేమీ లేదు. ఆమె సాహిత్యాన్ని గాఢంగా అభిమానిస్తారు, శ్రద్ధగా చదువుతారు, మంచి సాహిత్యం తనకందించిన విలువలను తన రచనల్లోకీ, జీవితంలోకీ అనువదించుకోవాలని తపన పడుతుంటారు. ఆ ప్రయత్నంలో భాగంగా ఆమె రాసిన కొన్ని కథల సంపుటి ఈ పుస్తకం.

1980 నుండి దాదాపు మూడు దశాబ్దాల పాటు శిరీష రాసిన కథలు ఇందులో ఉన్నాయి. ఈ కాలంలో సామాజిక, ఆర్థిక రంగాలలో వచ్చిన పరిణామాలనూ, తీవ్రస్థాయికి చేరిన అంతరాలనూ, స్త్రీల అస్తిత్వ పోరాటాలనూ చర్చించిన కథలివి. మానవ సంబంధాలన్నింటినీ ఆర్థిక ప్రయోజనాలు మాత్రమే నిర్దేశించే పరిస్థితీ, విచ్ఛిన్నమవుతున్న కుటుంబ సంబంధాలూ, విలువల విధ్వంసమూ, చివరికి ఒంటరితనంలోకీ, నైరాశ్యంలోకీ జారిపోతున్న మనుషులూ.... ఈ అంశాలన్నిటినీ కొన్ని జీవన దృశ్యాలుగా తన కథల్లో పొదిగారు శిరీష. నిస్సహాయులైన స్త్రీల, పిల్లల సమస్యల చుట్టూ తిరిగిన కథలు ఈ సంపుటిలో అధికంగా ఉండడం యాదృచ్ఛికమేమీ కాదు. అది ఆమె ఎన్నుకున్న జీవితాచరణలో ఒక భాగం. వీధి బాలలు, బాల కార్మికులు, బిడ్డలకొక భవిష్యత్తు నివ్వాలని తపనపడే నిరుపేద తల్లిదండ్రుల వేదనను ఆర్తితో, సహానుభూతితో విన్పిస్తాయీ కథలు.

ఏ సమస్యనైనా దాని వెనుకున్న సామాజిక నేపథ్యంతో కలిపి చూపడమనేది దాదాపు అన్ని కథల్లోనూ సామాన్య లక్షణం. రచయిత్రికున్న ఈ అవగాహన వల్లనే పాత్రలు నలుపు-తెలుపుల్లో మొరటుదేలి కనపడవు. మానవ స్వభావాలల్లోని షేడ్స్ అన్నిటినీ పాత్రలు ప్రతిఫలిస్తాయి. ఉదాహరణకు 'సమిధలు' కథను చూస్తే, అందులో ఎదురయ్యే వ్యక్తులెవరూ స్వభావసిద్ధంగా దుర్మార్గులేమీ కాదు. వ్యవస్థ సృష్టించిన సంక్షోభంలో నిస్సహాయంగా కొట్టుకుపోతున్న వాళ్ళూ, సున్నితమైన మానవ స్పందనలను కోల్పోతున్నవాళ్ళూ అయిన మనుషులు వాళ్ళందరూ. ఈ వలయం లోంచి బయటపడేందుకు మధ్యతరగతికున్న కొద్దిపాటి వెసులుబాటు కూడా దొరకక అంతిమంగా బలిపశువులయ్యే అట్టడుగు వర్గానికి ప్రతినిధులు మాణిక్యం లాంటి బాలకార్మికులు. అంతరాలవారీ సామాజిక నిర్మాణంలో అత్యంత నిస్సహాయులైనవాళ్ళ పక్షాన నిలబడాల్సిన అవసరాన్ని కథ సూచిస్తుంది.

వాస్తవాలకూ – ఆదర్శాలకూ నడుమ అగాధాన్నీ, వ్యక్తులకూ – నిర్మాణాలకు మధ్య వైరుధ్యాన్నీ లోతైన అవగాహనతో చర్చించారు రచయిత్రి. ముఖ్యంగా స్త్రీ, పురుష సంబంధాల్లోని సున్నితత్వాన్నీ, స్నేహాన్ని ధ్వంసం చేస్తున్న కుటుంబ నిర్మాణాల గురించిన ఆందోళనను 'మరో మలుపు', 'ఈ దేశంలో తల్లి' లాంటి కథల్లో బలంగా వ్యక్తం చేశారు. ఈ విషాదాన్ని సరదాగా సాగే కథనంలో చుట్టి అందించిన కథ 'నిదురించే హృదయాలు'.

ఈ పుస్తకంలోని కొన్ని కథల ముగింపుల్లోని కొసమెరుపు ప్రత్యేకమైన ఆకర్షణ. 'డిగ్నిటీ ఆఫ్ లేబర్', 'సుఖం', 'మిస్టీరియస్ వాల్యూస్' కథల ముగింపులు వ్యవస్థాగతమైన విలువలను కొత్తగా నిర్వచిస్తాయి. 'జీవితమంటే', 'కల కానిది' వంటి కథలు భావుకతతో నిండిన

సున్నితమైన ఆహ్లాదకరమైన శైలితో సాగుతూ లోతైన జీవిత సత్యాలను అలవోకగా చెప్తాయి. సాంఘిక హోదాలకన్నా ఆత్మగౌరవానికి ప్రాధాన్యమిచ్చే బలమైన స్త్రీ పాత్రలు ప్రత్యేకంగా నిలబడుతాయి చాలా కథల్లో.

ఈ కథల్లో చర్చించిన సమస్యలన్నీ వ్యవస్థతో, భావజాలంతో ముడిపడినవే తప్ప కాల్పనికమైనవి కాదు. అందువల్లనే రెండు, మూడు దశాబ్దాల కిందట రాసినవైనా కొన్ని కథలు తాజాగా, సమకాలీనంగా కనబడుతాయి. సామాజిక అంతరాలను గురించి చర్చించిన ప్రతిచోటా పాఠకులను సెన్సిటైజ్ చేసే ప్రయత్నంలోనూ, మన ఆగ్రహాన్ని వ్యక్తుల మీద కన్నా వ్యవస్థ మీదకి మళ్ళించడంలోనూ శిరీష సఫలమయ్యారు. ఐతే, కొన్ని కథల్లో ఈ ప్రయత్నం మరీ వాచ్యంగా మారటంతో శిల్పం దెబ్బతిన్న సందర్భాలు కూడా కొన్ని కనబడతాయి.

మొత్తం మీద చర్చనీయమైన ఇతివృత్తాలతో, సరళమైన వచనంతో, ఆశావహ దృక్పథంతో సాగే కథలివి. సంఖ్యరీత్యా తక్కువగానే అయినా, పాఠకులను నిరాశపరిచే కథలు కూడా కొన్ని ఉన్నాయి. కథలో ఫోకస్ చెయ్యదలచుకున్న విషయాన్ని స్పష్టంగా నిర్ణయించుకోకపోవటం, విస్తృతమైన కాన్వాస్ అవసరమయ్యే ఇతివృత్తాన్ని చిన్న కథలో ఇమడ్చబోవటం, కొన్ని సన్నివేశాల నడుమ సమన్వయం లోపించడం లాంటి సమస్యలు కొన్ని కథలను బలహీనపరిచాయి.

కథావస్తువుల ఎన్నికలో వలెనే కథా నిర్మాణంపై కూడా మరింత శ్రద్ధ తీసుకుని, ఇంకెన్నో మంచి కథలు రాయాలని శిరీష గారిని కోరుతూ...

**కాత్యాయని**

# జీవితాన్వేషణ

"తొందర తొందర, ఎంతో విలువైన, అమూల్యమైన బ్రతుకంతా ఈ తొందరలో హడావుడిలో పడి వికృతమైపోతోంది.". 1980లో ఈ వాక్యం రాయడానికి జీవితం చాలా తెలిసి ఉండాలి. సాంద్రమైన జీవితానుభవం, చుట్టూ ఉన్న జీవితంపై లోతైన పరిశీలన ఉండాలి. దాసరి శిరీష గారికి అవన్నీ ఉన్నాయని ఈ కథలు చదివితే అర్థమవుతుంది. 30 యేళ్లకు పైగా సమాజంతో సాహిత్యంతో ఆమె చేసిన ప్రయాణం ఇది. ఇంతకాలం పాటు గుర్తింపు గొడవలకు దూరంగా నిశ్శబ్దంగా సాహితీ ప్రయాణం చేయడం చిన్నవిషయమేమీ కాదు. పిల్లల జీవితాల్లో అక్షరం నింపడానికి ఆమె ఎంత సైలెంట్‌గా తన శక్తిమేరకు పనిచేస్తున్నారో అదే లక్షణం కథాయానంలో కూడా కనిపిస్తుంది. జీవితాన్ని కలవరించి పలవరించి అందులోని ఘర్షణను నిజాయితీగా అక్షర బద్ధం చేసిన కథలివి. ఈ జీవితం ఇలా ఎందుకుంది, ఎలా ఉండాలనుకుని ఎలా ఉంటున్నాం, ఉండాలనుకున్నట్టుగా ఉండలేకపోవడానికి అడ్డుపడుతున్న అంశాలేమిటి అనే అన్వేషణతో సాగే కథలివి. వ్యక్తికి నిర్మాణానికి మధ్య; ఆదర్శానికి ఆచరణకు మధ్య నలిగిపోయే మధ్యతరగతి మనుషుల వ్యథలివి. మంచి చెడూ అని గీతలు గీయకుండా మానవ స్వభావంలోని అనేక షేడ్స్ చిత్రించడం ఈ కథల్లో ప్రత్యేకంగా కనిపించే అంశం. సున్నితత్వం పోకుండా కఠోరమైన వాస్తవాలని చెప్పిన తీరుకూడా ప్రత్యేకంగా కనిపిస్తుంది.

భారత దేశం కొత్త దశలోకి అడుగుపెడుతున్నపుడు అందులో భాగంగా ఉత్పత్తిలోకి వచ్చిన స్త్రీలు ఇందులో కనిపిస్తారు. వాళ్ల జీవితాలు లేవనెత్తిన అనేక కొత్త ప్రశ్నలకు సమాధానాలు వెతికే క్రమం ఈ కథల్లో కనిపిస్తుంది. స్త్రీ వంటగదిని దాటి ఉత్పత్తిలోకి వచ్చాక వీధుల్లోకి వచ్చాక సమాజం, మానవసంబంధాలు  అంతకుముందులా లేవు. అంతకుముందు ఊహించలేనటువంటి కొత్త ప్రశ్నలు కొత్త జీవితకోణాలు మనముందుకొచ్చాయి. కొత్త ఎక్స్‌పోజర్, కొత్త జ్ఞానం, కొత్త స్వేచ్ఛ పాత జీవితంపై తిరగబడుతుంది. ఆ తిరుగుబాటు రూపాలు వేరు కావచ్చు. ఆ తిరుగుబాటు అంతా బహిరంగమే కాకపోవచ్చు. కొన్ని సార్లు తనపై తాను తిరుగుబాటు చేసుకోవచ్చు. మరికొన్ని సార్లు తన జీవితంలోని వ్యక్తులపై, తన చుట్టూ ఉన్న వ్యక్తులపై, తన చుట్టూ ఉన్న పరిస్థితులపై తిరబడొచ్చు. తిరబడలేనపుడు పరిస్థితులకు ఎదురీదలేనప్పుడు అది బలహీనులపై ఆధిపత్య ప్రదర్శనగా మారి వాళ్లను సమిధలుగా మార్చొచ్చు. ఆ క్రమంలో నిస్సహాయత నేరంగా మారి 'సమిధలు' కావచ్చు.

"ఐ ఆల్వేస్‌వాంట్ టు కీప్‌మై ప్రైవసీ" అంటుంది 'హృదయగీతం'లో యామిని. 'తమ గ్రామాల్లో ఏమి జరిగినా జనం మూగిపోతారు,  ఇక్కడ పనికి మాలిన నిర్లిప్తత, బెట్టు' అని కూడా అదే కథలో ఆనంద్‌విసుక్కుంటాడు. ఈ రెండు ఎక్స్‌ప్రెషన్స్‌రెండు ప్రపంచాల మధ్య ఘర్షణకు సంకేతాలు. ప్రైవసీ ఆధునికత వెంట బెట్టుకొచ్చిన కొత్త భావన. అంతకుముందు సమాజం ఆ మాట విని ఉండలేదు. గ్రామీణ జీవితంలో ఆ భావనే లేదు.

మంచికైనా చెడుకైనా అది గుంపు జీవితం. నీ జీవితం నిన్ను జీవించనివ్వని లోకం అది. యామినీ ఆ దశను దాటివచ్చిన ఆధునికురాలు. కానీ కొత్త ప్రపంచంలో ఎవ్వరూ ఎవ్వరికీ పట్టని తనం ఆనంద్‌ని కలవరపరుస్తుంది.. ఈ రెండు కోణాలను రెండుమాటలతో మన ముందుంచారు శిరీషగారు.

ప్రేమికులుగా ఉన్నవాళ్లు భార్యాభర్తలుగా మారితే అంతకుముందు ఉన్న భావుకత సున్నితత్వం ఎందుకు మాయమౌతాయి అనే ప్రశ్నకు సమాధానం వెతుక్కునే క్రమం చాలా చోట్ల కనిపిస్తుంది. ప్రేమలో బరువైన బాధ్యతలేమీ ఉండవు. ఏమి మాట్లాడుకోవాలి, ఎలా మాట్లాడుకోవాలి, ఎప్పుడు కలవాలి, ఎలా కలవాలి అనేవి అన్నీ ఛాయిస్. ఇద్దరు వ్యక్తులు పరస్పరం తమ ఇచ్ఛతో చేసుకునే ఎంపిక అది. అనివార్యత లేకుండా తమ ఇచ్ఛతో చేసే పని అందంగానే ఉంటుంది. కానీ భార్యా భర్తలయ్యాక ఇచ్ఛ స్థానంలో అనివార్యత వస్తుంది. ఏమి మాట్లాడుకోవాలి, ఎలా మాట్లాడుకోవాలి, ఎప్పుడు కలవాలి, ఎలా కలవాలి అనేవి నీ ఎంపిక కావు. అనివార్యతలుగా మారతాయి. ఇల్లూ, పిల్లలు, తల్లిదండ్రులూ, బంధువులు, ఖర్చులు, సామాజిక హోదాలు వగైరా అనేకానేకం వచ్చి చేరతాయి. కొన్ని సందర్భాల్లో అనివార్యత మోహాన్ని గ్లామర్‌ని చంపేస్తుంది. అది అంతకుముందు బంధంలా ఉంచుకోవాలంటే చాలా చాలా ఎనర్జీ ఇద్దరి వైపునుంచి పెట్టాల్సి వస్తుంది. అంత పెట్టలేనపుడు భయానకమైన ఘర్షణ వస్తుంది. బంధం వికృతంగా మారుతుంది. ఇంత ఎనర్జీ ఇక్కడ పెట్టడం కంటే ఈ బంధానికి దూరంగా బాధ్యతలేని ఆనందకరమైన బంధం మళ్లీ ఎక్కడైనా దొరుకుతుందేమో అని వెతుకులాట చాలా జీవితాల్లో ప్రవేశిస్తుంది. ఈ దశలో చాలా వివాహ బంధాలు బలహీనపడతాయి. తేలిపోతాయి. ఈ తేలిపోయే క్రమంలో కొందరు మనుషులు పిగిలిపోతారు. లోలోపల పగిలిపోతారు. ఇలాంటి 'నిదురించిన హృదయాలు' తీసుకునే 'మరో మలుపు' గురించిన ఆవేదన ఈ కథల్లో ప్రతిధ్వనిస్తుంది..

జీవనయానంలో ఎదురయ్యే సంక్షోభాలకు కుంగిపోకుండా కొత్త దారి వెతుక్కునే విశ్వాసాన్ని చూపించాలన్న రచయిత్రి తపన ఈ కథల్లో కనిపిస్తుంది. "స్టూడెంట్స్‌గా ఉన్నపుడు ఏర్పడిన జిజ్ఞాస, అభిరుచుల్ని కాపాడుకోగలిగితే" ఎప్పుడైనా ఫ్రెష్‌గా జీవితాన్ని మళ్లీ ఆరంభించొచ్చు అనే నమ్మకం కలిగించే ప్రయత్నం కొన్ని కథల్లో చేశారు. అర్థవంతమైన ముగింపు ఇవ్వాలని భావించినట్టు కనిపిస్తుంది. స్థూలంగా ఇది మంచి విషయమే కానీ అన్ని సందర్భాల్లో అతక్కపోవచ్చు. జీవితానికి కచ్చితమైన లాజికల్ కంక్లూజన్స్ ఉండవు. సాధారణంగా మెజారిటీ జీవితాలు శేషప్రశ్నలు. అసంపూర్ణ కావ్యాలు. మనిషి ఆచరణలో కొన్నింటికి హేతువును వెతకడం సాధ్యమవుతుందేమో కానీ సంపూర్ణంగా హేతువులోకి అనువదించలేము. అదొక నిరంతరాన్వేషణ..

'జీవితమంటే' అనే తాత్వికమైన లోతైన అన్వేషణ ఈ కథలను సజీవంగా ఫ్రెష్‌గా ఉంచే ధాతువు అని చెప్పొచ్చు. "నడివయస్సులో చాలా పశ్చాత్తాపాలు మొదలవుతాయి. ఫలించని ప్రేమా, తియ్యగా బాధించే బాల్యపు స్మృతులు, చేయాలనుకుని చేయలేకపోయిన ఉదాత్తమైన పనులూ వీటన్నింటి మధ్యా తొందరగా ముగింపుకొస్తుందేమో జీవితం అనే

ఆందోళనా,.. ఇవన్నీ కలగాపులగమై నేను చాలా ఒంటరివాడిని అనే భావాన్ని ఎక్కువ చేస్తాయి." అని ఒక పాత్రతో రచయిత్రి చెప్పించిన మాటలు చాలా మధ్యతరగతి జీవితాల్లో అక్షరసత్యాలు..

సున్నితమైన భావాలతో భావుకత్వంతో జీవితాన్ని వసంతంగా మార్చుకోవాలని భావించిన మనుషులు, ఆ కలలు కల్లలై అందమైనవన్నీ కళ్లముందే వికృతంగా మారుతుంటే పడే యాతన మనల్ని కలవరపరుస్తుంది. కొన్ని ఆదర్శాలు, విలువలతో మొదలై వాటిని నిలుపుకోలేక పతనమై పోతుంటే వాళ్లూ, వారితో ముడిపడిన మనుషులూ పడే పెనుగులాట మనల్ని కుదురుగా ఉండనివ్వదు. అదే ఈ కథల బలం. ముగింపులో నాటకీయత తగ్గించి క్రాఫ్ట్‌మీద మరికాస్త దృష్టి పెట్టి ఉంటే కొన్ని కథలు గొప్పకథలుగా మారి ఉండేవి.

దాసరి శిరీష గారి తల్లి, కుమార్తె, కుమారుడు, సోదరుడు అందరూ రచయితలే. ఒకే ఇంట్లో మూడుతరాల రచయితలుండడం అరుదైన విషయం. తల్లికి కుమార్తెకు అనుసంధాన కర్తగా మూడు తరాల జీవితాలను పరిశీలించిన అనుభవం ఈ కథల్లో కనిపిస్తుంది. కాలంతో పాటు ప్రయాణించడం వల్ల తనకు తోచిన ఆచరణ రూపాన్ని ఎంచుకుని అందులో మునిగి ఉండడం వల్ల రచయిత్రి అభిప్రాయాల్లో పాత వాసన కనిపించదు. గతం పట్ల ఆరాధన, వర్తమానం పట్ల వైరాగ్యం కనిపించవు, శుష్కమైన ఉపన్యాసాలు కనిపించవు. కలాన్ని కాలం కాటేసిన దాఖలాలు లేవు. పుస్తకాలు, పువ్వులు, పువ్వుల్లాంటి పాటలు అంటే రచయిత్రికి ఇష్టం అని ఈ కథలు తెలియజేస్తాయి. పిల్లల కోసం ఆమె ఆలంబన నడుపుతున్నారు. సాహిత్యంతో అనుబంధాన్ని నిలుపుకుంటూ వారం వారం సాహితీ వేదిక చర్చలు నిర్వహిస్తున్నారు.. తక్కువ మాట్లాడి ఎక్కువ పరిశీలించే లక్షణం ఉన్నవారు. ఆరోగ్యకరమైన లక్షణం ఉన్న రచయిత్రి అందించిన ఆరోగ్యకరమైన కథా సంపుటి ఇది.

**జి. యస్. రామ్మోహన్**

# 1, సరిహద్దులు

అంత దూరం నుంచే గంట గణ గణలాడించుకుంటూ వస్తున్న కేశవుల్ని చూసి కేరింతలు కొడుతూ పిల్లలంతా "రిక్షాబ్బాయి, రిక్షాబ్బాయి" అంటూ ఎదురొచ్చారు.

కాస్త పెద్ద పిల్లలు రిక్షా పూర్తిగా ఆగకముందే, చెంగుమని రిక్షాలోకి ఎగిరి సర్దుకుని కూర్చున్నారు. ఇంకాస్త చిన్న పిల్లలు కేశవులకి బాగ్స్ అందించి, మెల్లగా ఎక్కి బుద్ధిమంతుల్లా కూర్చుని కుతూహలంగా రోడ్డుని చూస్తున్నారు.

ఇంకా చిన్నారులు – మాటలు క్షుణ్ణంగా నేర్వకముందే చదువుల భారాన్ని మోస్తున్న బాధితులు – నిస్సహాయంగా తమ తల్లుల చేతుల్ని ఇంకా గట్టిగా పట్టుకుని, ఒకేసారి గొంతులు పెచ్చేశారు.

అతనికీ దృశ్యం మాములే. ఓపిగ్గా అందర్నీ పేరుపేరునా బుజ్జగించి, నవ్వించి, రిక్షాలో జాగ్రత్తగా కూర్చోబెట్టి తల్లుల అప్పగింతలకి భరోసానిస్తూ తలూపుతూ రిక్షా మెల్లగా పోనిచ్చాడు.

ఏలూరు రోడ్డు మీద పోతున్న రిక్షా చుట్టుగుంటవైపు తిరిగింది. విశాలాంధ్ర ఆఫీసు దాటాకా రిక్షాని ఆపాడు. వగర్చుకుంటూ పరిగెత్తుకొస్తున్న కొడుకుని చూసి ముద్దుగా బూతులు తిట్టుకుంటూ, రిక్షా ఆపి పావలా కాసు జేబులోంచి తీశాడు.

తండ్రి రిక్షాని, అందులోని పిల్లల్ని చూడడం రవికి మహా సరదా. చాలా రోజుల్నించి వాడినో కోరిక వేధిస్తోంది. ఈ మధ్య రోజూ అందుకు మారాం చేయడం మొదలుపెట్టాడు.

"ఇంక లగెత్తరా ఇస్కూలికి టయమయిపోతోంది. అయ్యా రవీ! ఇక ఎల్లరా."

"నానా అడుగుతావా?" పరిగెత్తుతూ తండ్రిని తన కోరిక గురించి హెచ్చరించాడు. కేశవులు తలూపుతూ రిక్షా వేగం పెంచి ఏదో పాత సినిమా పాట అందుకున్నాడు.

బిలబిలమంటూ గేటులోంచి ప్రేయర్ హాల్ వైపు నడుస్తున్న పిల్లల్ని చూస్తూ నిలబడ్డాడు. ఎందుకో కొడుకు గుర్తుకొచ్చి కళ్ళు చెమర్చాయి. పితృ హృదయం స్పందించింది.

లేత నీలంరంగు డ్రెస్‌తో, ముదురు నీలంరంగు టై, బ్లాక్ బెల్ట్‌తో పిల్లలు ఠీవిగా, ముచ్చటగా పావురాళ్ళలా చకచకా వెళ్ళిపోతున్నారు. ఈ స్కూల్ ప్రారంభించి రెండేళ్ళే అయినా చాలా త్వరగా మంచి గుర్తింపుని పొందింది. తను స్కూల్ రిక్షాబ్బాయిగా పెర్మనెంట్‌గా జీతం తీసుకోవడంతో పాటు, తన భార్య లక్ష్మి కూడా స్కూల్ ఓనర్ గారింట్లో పాచిపని చేయడం చాలా గర్వకారణంగా అనిపిస్తుంటుంది కేశవులికి. అందుకే ఆ స్కూలు, ఆ పిల్లలు, ఆ పరిసరాలు అన్నీ తన స్వంత ఆస్తిలా చాలా అభిమానంగా పరిశీలిస్తూ చూసుకుంటూ ఆనందిస్తూంటాడు.

వచ్చే సంవత్సరం అడ్మిషన్స్ కోసం ఈ మార్చి లోనే అప్లికేషన్స్ తీసుకోవడం మొదలైంది. ఆఫీసు రూం ముందు క్యూ ప్రారంభమైంది.

ప్రిన్సిపాల్ రూం దగ్గర కెళ్ళి – "అమ్మగారు ఖాళీగా ఉన్నారా?" అన్నాడు నెమ్మదిగా – మంచినీళ్ళ కూజా పట్టుకుని వస్తున్న ఆయాతో.

"ఉండారు, హెడ్మాస్టరమ్మేలే, ఎల్లు" అంది ఆయా.

గులాబీరంగు డ్రెస్‌లో సింపుల్‌గా, హుందాగా ఉన్న సరోజ ఎప్పుడూ ఫ్రెష్‌గా చూపరులకి ముచ్చటగా అగుపిస్తూ ఉంటుంది. అందమూ, వాక్చాతుర్యమూ, డబ్బూ, పలుకుబడీ పుష్కలంగా ఉండడంతో, ఆ స్కూల్ ఓనర్ కూతురిగా, ప్రిన్సిపల్‌గా చాలా గౌరవ మర్యాదలు పొందుతూ ఉంటుంది.

కేశవుల్ని చూడగానే కళ్ళతోనే పలకరించి – "ఏమిట్రా?" అంది హుషారుగా.

ఆవిడని ఎపుడు చూసినా ఓ దేవతని చూసినట్టు భక్తిభావం కలుగుతూ ఉంటుంది అతనికి. నమస్కరించి వినయంగా చేతులు కట్టుకున్నాడు.

"ఏమిట్రా?" అంది విసుగ్గా నవ్వుతూ. "చెప్పు" అంది తలెగరేస్తూ. పెద్ద పెద్ద రింగులు నాజూగ్గా కదిలాయి. బుగ్గలు సొట్టలు పడ్డాయి.

"మా యావిడ సెప్పిందేవో గదమ్మా."

"లక్ష్మా? అది పనికి వచ్చే టయిమ్‌కి నేనింకా లేవనే లేవను."

లక్ష్మిని మనసులోనే వంద తిట్లు తిట్టుకుంటూ గొంతు సవరించుకున్నాడు. గొంతు పెగల్లేదు. అమ్మాయి గారికి కోపం వస్తుందేమో ఇలా తాత్సారం చేస్తే – అని భయపడుతూ పాఠం వల్లించినట్లు వల్లించేశాడు.

సరోజకి ముందు అర్థం కాలేదు. అర్థమయ్యాక కోపం వచ్చింది. అసలు కోసం తెచ్చుకోవడం కూడా ఎందుకులే అనుకుని పకపకా నవ్వింది. ఎదురుగా ఉన్న హెడ్‌మిస్ట్రెస్ కేశవులు వైపు చూస్తూ తనూ శ్రుతి కలిపింది. ఆ ఇద్దరి నవ్వులూ పన్నీటి జల్లులా అనిపిస్తూ కేశవుల కేదో ధైర్యాన్నిచ్చాయి.

"ఏ క్లాసు మీవాడు?" హుంకరించింది.

"రెండమ్మా?"

"అసలిక్కడ ఎల్‌కేజీకి సీటు దొరకడమే చాలా కష్టం. తెలుసు గదా?"

"తెలుసమ్మా. అయినా అయిదో క్లాసువరకూ అదేదో పరీచ్చ రాయించి అప్పుడు తీసుకుంటన్నారంట గదమ్మా.."

"అబ్బో చాలా తెలుసుకున్నావే."

"మాకున్నది ఆడూ, ఇంకో రెండేళ్ళ పాపేనమ్మా."

"ఏం ఆపరేషన్ చేయించేశావా?"

"నేనే చేయించుకున్నా నమ్మగారూ. రెక్కాడితే గాని డొక్కాడని మాబోటోళ్ళకి ఇంకా పిల్లలెందుకండమ్మగారా?"

"ఓ హి ఈజ్ సో ఎడ్వాన్స్‌డ్" అంటూ ఎదురుగా ఉన్న లలిత హెడ్‌మిస్ట్రెస్‌తో జోక్ చేసింది. ఎందుకోగాని సరైన వయసులో ఉన్నా మంచి జోడీ దొరకక పెళ్ళిగాని సరోజకి ఇంకా చిలిపితనం, వేళాకోళం చేయడం తగ్గలేదు. ఆ ధోరణిలోనే ఇంగ్లీషులో సరదాగా ఇంకో జోక్ కట్ చేసింది. లలిత అయిష్టతని కప్పిపుచ్చుకుంటూ మెల్లగా నవ్వింది.

"ఎన్ని శ్రమలు పడయినా ఫీజు కట్టుకుంటానండమ్మా. మీరు దయుంచండి. ఈ ఫారాలేయో ఇప్పించి తవరే పూర్తి చేయిస్తే సంతకం బెడతాను."

"సంతకం వచ్చా?"

"మూడో క్లాసు సదివానమ్మా. సదువంటే నాకు మా సెద్ద ఇష్టం."

ఇక అతనితో సంభాషణ పెంచి టైమ్ వేస్ట్ చేసుకోవడం సరోజకి బాగా అనిపించలేదు – ఆఫ్టరాల్ హి ఈజ్ రిక్షా పుల్లర్. ఆమె కళ్ళు ఎర్రబడ్డాయి.

"మా స్కూల్లో సీటు కావాలంటే తల్లిదండ్రులిద్దరూ బి.ఎ.గాని ఎం.ఎ.గాని చదివి ఉండాలి. వెయ్యి రూపాయిలు డొనేషన్ కట్టాలి. ఇప్పుడు వీధికొక కాన్వెంట్ ఉంది. మీ గుడిసెలు మా ఇంటి దగ్గరేగా, అక్కడే ఏదో చిన్న కాన్వెంట్ కూడా ఉంది. నెలకి ఇంతింత ఫీజులు అక్కడ ఉండవు. చేర్పించు." అంది. కోపంగా మొదలుపెట్టి, చాలా ఔదార్యంగా తన సంభాషణ ముగించి, ఎదురుగా ఉన్న ఫైలు తెరిచింది.

"అమ్మగారూ.." అన్నాడు చేతులు నలుపుకుంటూ. అప్రయత్నంగా దణ్ణం పెట్టాడు.

సరోజ మొహం చిట్లించి లలిత వైపు చూసింది. ఆ చూపులకి అర్థం తెలిసిన లలిత "వెళ్ళు వెళ్ళు. అమ్మగార్ని విసిగించకు." అంది నెమ్మదిగా.

కేశవులు మళ్ళీ ధైర్యం పుంజుకున్నాడు. 'కాస్త బ్రతిమాలితే అమ్మగారు కనికరిస్తుంది' అనుకున్నాడు.

"దయుంచండమ్మా. మీరు చెప్పిన ఫీజులన్నీ కడతాను. నా కొడుకుని బాగా సదివించుకునే అవకాశం తమరివ్వండి. నా రిక్షా బండిలో పిల్లల్ని చూసి ఆడు మహా సంబరపడిపోతుంటాడు పిచ్చి సన్నాసి." రోజూ రిక్షా దగ్గరికి పరిగెత్తుకొచ్చే కొడుకు కళ్ళముందు మెదిలి కేశవులు కంఠం రుద్ధమయ్యింది.

ఇక సహనంగా ఉండడం సరోజ వల్ల కాలేదు. ఇప్పటికే వాడికి ఎక్కువ అవకాశం ఇచ్చింది తను.

"ఏమనుకుంటున్నావురా కేశవులూ? రేపు నీ కొడుకూ, మన స్వీపర్ కొడుకూ, ఆయా కొడుకూ అందరూ ఇదే స్కూల్లో చదివితే మేమంతా వీధిన పడాల్సివస్తుంది. పోనీలే పాపం, చాలా కాలం బట్టి తెలుసున్నవాడివని జాలిపడి మాట్లాడితే ఏమిటేమిటో వాగుతున్నావ్! బేరా లాడుతున్నావ్! ఫో. ఫో. ఇంకెళ్ళు." ఖంగుమని ఈ మాట లనేసి తీవ్రంగా తినేసేలా చూసింది.

ఇంతలో వరండాలో నడుస్తున్న ఇద్దరు టీచర్స్ "ఏమయింది మేడమ్?" అంటూ గాభరాగా వచ్చారు. ఆమె ఇంగ్లీషులో వాళ్ళకేదో చెప్పడం, వాళ్ళు వింతగా చూస్తూ నవ్వడం...

కేశవులు తల వంగిపోయింది. అవమానంతో, దుఃఖంతో మొహం జేవురించింది.

తనని అందరూ మెచ్చుకుని ప్రోత్సహించి సీటిస్తారని అనుకున్నాడు. అసలెందుకు తిడుతున్నారో అర్థం కావడంలేదు.

"ఇంకెందుకు నిలబడ్డావు? అమ్మగారికి కోపం వచ్చింది." దూరంగా నిలబడి ఇదంతా గమనిస్తున్న ఆయా మందలింపుగా అంది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Manoveedhi**

* * *